సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించి అభిషేకాలు చేశారు. భక్తులు స్వామి వారి పుట్టలో పాలు పోసి, నాగబంధాల వద్ద పూజలు చేసి అభిషేకాలు చేయించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిత్యాన్నదాన ప్రసాదానికి సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈవో ఆర్.గంగా శ్రీదేవి, సిబ్బంది పర్యవేక్షణ చేశారు.

ఘనంగా శిలువ మార్గం

మండవల్లి: మండలంలోని ఉనికిలిలో ఫాదర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శిలువ శ్రమల ధ్యానంతో శిలువ మార్గం మంగళవారం క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ అనిల్‌కుమార్ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన శ్రమది నాల్లో భాగంగా ఉనికిలి రోమన్ క్యాథలిక్ మిషన్ సంఘం విశ్వాసులు గ్రామంలో పెద్ద ఎత్తున శిలువ శ్రమలను గురించి ధ్యానిస్తూ ఊరేగింపు నిర్వహించారు. పవిత్రమైన 14 స్థలాలను విశ్వాసులు ధ్యానిస్తూ భక్తి గీతాలను ఆలపిస్తూ గ్రామ వీధుల్లో ఏసుక్రీస్తు శ్రమలను ధ్యానించారు. డి.అనిల్‌కుమార్ వాక్యోపదేశం చేస్తూ ఏసు ప్రభువు మానవులకు ప్రేమతత్వాన్ని బోధించారన్నారు. 40 రోజులు ఉపవాస దినాలను సంఘ పెద్దలు, మాలాధారులు, ఉపదేశకులు, దళ సభ్యులు, క్రైస్తవ విశ్వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాటిస్తారన్నారు. చిగురుపాటి జోసఫ్ తంబి, దానియేలు, కత్తుల జోజి, కె.దీనరాజు, ఇంటి బల్తాజర్, కారే ధర్మారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

కైకలూరు: నియోజకవర్గ స్థాయి ఇరిగేషన్, డ్రెయినేజీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని డ్రెయిన్లు, కాలువల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. దీనికి సంబంధించి మంత్రి నిమ్మల రామానాయుడు అభివృద్ధి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ అడవి కృష్ణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



కైకలూరు: గ్యాస్ స్టౌవ్ పేలి మండవల్లి మండలం భైరవపట్నంలో ఇటీవల భారీ అగ్ని ప్రమాదం సంభవించి బాబుతో పాటు నలుగురు మరణించారు. ఇదే ఘటనలో ఎనిమిది గృహాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మరణించి వారిలో నలుగురికి ప్రభుత్వం రూ.3 లక్షలు కుటుంబ సభ్యుల ఖాతాలకు జమ చేసింది. గృహాలు దగ్ధమైన ఎనిమిది మంది నక్కల సుజాత, నిమికి, మూర్తి, విటికి రాణి, నాగేశ్వరావు, రాఖీ, సుధాకర్, డిస్కో రాణిలకు ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు చొప్పున రూ.4 లక్షల చెక్కులను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద మంగళవారం పంపిణీ చేశారు. ప్రమాదం సంభవించినపుడు ప్రజా ప్రతినిధులు స్పందించి ఆదుకున్నామన్నారు. అనంతరం నియోజకవర్గం నాలుగు మండలాల్లో ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ నిమిత్తం మొత్తం 15 మంది లబ్ధిదారులకు రూ.29,50,000 చెక్కులను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, త్రినాథరాజు, రాజీ, చలపతి, బాబీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి ఎండల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



కూచిపూడి(మొవ్వ): మార్చి నెలలోనే ఎండలు విపరీతంగా పెరిగి వడగాలులు వీస్తున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.శర్మిష్ఠ పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో రవి ప్రకాశ్ సిలికానాంధ్ర సంజీవని వైద్యశాలను డీఈఎంఓ సీహెచ్ వాణిశ్రీతో కలిసి మంగళవారం పరిశీలించారు. వైద్యశాల పరిపాలనా అధికారి జొన్నలగడ్డ హనుమకుమార్‌తో వైద్యాలయానికి సంబంధించిన వివరాలను చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది అధికంగా ఎండలు వేసే అవకాశాలు బాగా ఉన్నాయని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటి వద్దనే ఉండి వడగాలులకు దూరంగా ఉండాలన్నారు. పలుచటి దుస్తులు ధరించాలన్నారు. వైద్యశాఖ పంపిణీ చేసే ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించుకుని వడ దెబ్బలకు దూరంగా ఉండాలని తెలిపారు. పల్లెటూరులో పలు సౌకర్యాలు గల ఈ వైద్యాలయం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనరల్, ఆరోగ్యశ్రీ వార్డులను సందర్శించి రోగులను విచారించారు.

తేనె పరిశ్రమలపై దృష్టి సారించాలి



తోట్లవల్లూరు: తేనె పరిశ్రమల ఏర్పాటుపై రైతులు దృష్టి సారించాలని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) స్టేట్ డైరెక్టర్ ఎస్.గ్రీప్ తెలియజేశారు. తేనె పరిశ్రమ నిర్వహణపై మండల కేంద్రమైన తోట్లవల్లూరులో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యాన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది సుమారు 700 తేనె పెట్టెలను తమ సంస్థ ద్వారా అందజేసినట్లు గ్రీప్ ఈ సందర్భంగా తెలిపారు. తేనె పరిశ్రమల నిర్వహణ పట్ల రైతులు ఆసక్తి కనబరచినట్లయితే కేవీఐసీ ద్వారా శిక్షణ ఇచ్చి తేనె పెట్టెలు, వాటికి సంబంధించిన పరికరాలు ఉచితంగా అందిస్తామని, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆసక్తి కలిగిన రైతులు విజయవాడలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరినాథ్, జిల్లా ఉద్యానశాఖాధికారిణి జ్యోతి, కేవీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్లు కోటిరెడ్డి, ఆర్ఎస్ఎల్ మూర్తి, మండల ఉద్యాన శాఖాధికారి జోసఫ్ చందు, రైతులు పాల్గొన్నారు.

రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని శాంతి నగర్, నక్కల కాలువ, గుడ్‌మెన్ పేట, ఆర్టీసీ కాలనీ వాటర్ ట్యాంక్‌లకు మంచినీరు సరఫరా చేసే పంపింగ్ మెయిన్ ఇంటర్ కనెక్షన్ పనులు చేస్తున్నందున గురువారం 3వ వార్డు నుంచి 18వ వార్డు, 20వ వార్డులలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆస్పత్రి సూపరింటెండెంట్ అల్లాడి శ్రీనివాసరావు


నివేదిక వివరిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

కైకలూరు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)కు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చెప్పారు. సీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం ఆస్పత్రి సూపరింటెండెంట్ అల్లాడి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఆస్పత్రిలో మౌలిక వసతులను వివరించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పునుకొల్లు రమణ మాట్లాడుతూ ప్రతి రోజూ రోగులకు ఉచిత భోజనాలను అందిస్తున్న సత్యసాయి సేవా ట్రస్టు నిర్వహణకు సొంత ఖర్చుతో షెడ్డును నిర్మిస్తామని తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలను నాటాలని తీర్మానించారు. ఇటీవల సీహెచ్‌సీలో మృత ఆడ శిశువు ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో వైద్యుల పోస్టులను భర్తీ చేయిస్తామన్నారు. రూ.2 లక్షల అభివృద్ధి పనులకు బడ్జెట్‌లో ఆమోదం తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులు తానా వెంకట ప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, జి.రమాదేవి, ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర, వైద్యులు ప్రసూనాదేవీ, కరిష్మాభేగం, తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో వ్యక్తి అరెస్ట్

ముదినేపల్లి రూరల్: కులం పేరుతో దూషించి వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెయ్యేరుకు చెందిన జి.శంకర్‌ను ముదినేపల్లి అంబేడ్కర్ కాలనీకి చెందిన ఉప్పల రాజా అనే వ్యక్తి అకారణంగా గొడవ పెట్టుకుని కులం పేరుతో దూషించి కర్రతో దాడి చేసినట్లు చెప్పారు. శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ మంగళవారం రాజాను అరెస్టు చేసి కైకలూరు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

పని ఒత్తిడి తగ్గించాలని వినతి


కలెక్టర్ బాలాజీకి సమస్యలు విన్నవిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సంఘ నేతలు

గుడ్లవల్లేరు: గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి తగ్గించేందుకు తమ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీని రాష్ట్ర కార్యదర్శుల సంఘ తరఫున కోరినట్లు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రచార కార్యదర్శి బి.కోటయ్య మంగళవారం తెలిపారు. ఈ మేరకు వినతి పత్రం కార్యదర్శుల తరఫున అందించామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల కార్యదర్శుల మద్దతుతోనే ఈ వినతిని అందించామని చెప్పారు. తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఆ సంఘ నాయకులు, కార్యదర్శులు కె.రామ్మోహన్‌రావు, కె.నరసింహారావు, మాధవేంద్రరావు ఒ.వెంకటరత్నం తదిరులు ఉన్నారు.




వైభవంగా కొనసాగుతున్న పుట్టలాంబ అమ్మవారి జాతర


పూలతో అలంకరించిన రథంపై అమ్మవారి ఊరేగింపు

గుడివాడటౌన్(నందివాడ): అమ్మలగన్న అమ్మ పుట్టలాంబగా కొలవబడుతున్న జనార్ధనపురంలోని శ్రీ రేణుకా పుట్టలాంబ అమ్మవారి ఆలయ సంబరాలు ఈ నెల 9వ తేదీన ఘనంగా ప్రారంభమయ్యాయి. కొన్ని ఏళ్లగా క్రితం కొండవీడు సంస్థానం పతనానంతరం నెల్లూరు, కొండవీడు ప్రాంతాలకు చెందిన సరిపల్లి, కొండపల్లి, పంటరెడ్ల వంశాలరెడ్డి సామాజిక వర్గం వారు జనార్ధనపురం, నందివాడ, లింగవరం, మహేశ్వరపురం ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారి వంశ దేవతగా అమ్మవారిని తీసుకువచ్చి జనార్ధనపురం గ్రామంలో చెరువు సమీపంలో ఉంచారు. అప్పటి నుంచి అమ్మవారి జాతరను ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. పరిసర ప్రాంతాల అన్ని సామాజిక వర్గాల వారు ఈ ఆలయంలో మొక్కుబడులు చెల్లించడం, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం పరంపరగా కొనసాగుతున్నాయి. ఇక్కడ అమ్మవారికి బలులర్పించడం కూడా జరిగేవి. ఐతే కొన్నాళ్లు ఈ జాతరలు నిలిచిపోయిన కారణంగా సామాజిక వర్గ పెద్ద అయిన కొండపల్లి బ్రహ్మానందరెడ్డిని ఈ జాతరలు తిరిగి కొనసాగించాలని అందుకు సహకరించాలని గ్రామస్తులు కోరగా అందుకు ఆయన రేణుకాంబ అమ్మవారు బ్రాహ్మణ కన్యగా గుర్తింపు ఉందని, అందుకు అక్కడ బలులు అర్పించడం నిలుపుదల చేస్తే తిరిగి జాతరలు కొనసాగించడానికి తన సహకారం ఉంటుందని ఆయన తెలపడంతో ఇక్కడ అమ్మవారికి బలులు ఇవ్వడం నిలుపుదలచేసి జాతరలు కొనసాగిస్తున్నారు.

నిరంతరాయంగా జాతర..

సుమారు కొన్నేళ్లుగా ఈ జాతరలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.


గాజుల అలంకరణలో అమ్మవారు

ఈనెల 9న ఉదయం 5.30 గంటలకు అమ్మవారికి కృష్ణానదీ జలాల స్నానంతో ఈ ఉత్సవాలు ప్రారంభించారు.

నేటితో ముగింపు..

ఈనెల 19వ తేదీ వరకు వివిధ అంశాలలో అమ్మవారిని అలంకరించి జాతరలు కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బుధవారం భారీ అన్నసమారాధన ఉంటుందన్నారు.

వీరాంజనేయునికి విశేష పూజలు

పామర్రు: ఉండ్రపూడి– పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ఫాల్గుణ మాసం మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి విశేషంగా ఆవుపాలతో, పంచామృతాలతో, నవరసాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం శత సహస్ర నామాలతో వడ మాలలతో, నాగవల్లీలతో, పలు రకాల పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పాల పొంగళ్లు వండి స్వామికి నివేదనలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. నూతన వాహనదారులు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్, ఆలయ సిబ్బంది శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఎండీ రఫీ



పామర్రులో విజేతలను అభినందిస్తున్న ఏఎస్ఎం ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

జుఝవరం(పామర్రు): జేఎస్‌కేఎస్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్–2025లో ఉషోదయ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఎండీ రఫీ తెలిపారు. జుఝవరంలోని ఉషోదయ హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న మచిలీపట్నంలో జరిగిన ఈ పోటీలలో కటా విభాగంలో విద్యార్థులు బహుమతులు సాధించారని అన్నారు. అండర్–14 కటా బాలుర విభాగంలో జీ హేమనాగమణికంఠ ప్రథమస్థానం సాధించగా కె.కార్తీక్, త్రిషాంత్‌నాయిక్‌లో ద్వితీయస్థానం, బీ కౌషిల్, ఎస్.ప్రేమ్‌కుమార్ తృతీయ స్థానం సాధించారని అన్నారు. అండర్– 12 బాలికల కటా విభాగంలో ఏ నోమిన, ఎస్.నిహాష్ తృతీయస్థానం సాధించారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన కరాటే కోచ్ వీవీ రామకృష్ణలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

పామర్రు ఏఎస్ఎం విద్యార్థుల ప్రతిభ

ఈనెల 16వ తేదీన మచిలీపట్నంలోని పోలీస్ ఫంక్షన్‌ప్లాజాలో జరిగిన ఆల్ ఇండియా కరాటే చాంపియన్‌షిప్– 2025లో ఏఎస్ఎం విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి అనేక బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అండర్– 12 కటా బాలికలు, బాలుర విభాగంలో వి.హర్షిత్, పి.విష్ణు నాగవర్ధన్‌లు ప్రథమ స్థానం, ఎ.లోహిత్ ద్వితీయ స్థానం, ప్రణయ్ కార్తీక్, మహంతి, ఈశ్వర్, మణికంఠ సాయి, దేవాన్ష, తేజేష్, మెఘ హర్ష, ఝాన్సీలక్ష్మి తృతీయ స్థానం సాధించారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ వీవీఎస్ రామకృష్ణలను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని శాంతి నగర్, నక్కల కాలువ, గుడ్‌మెన్ పేట, ఆర్టీసీ కాలనీ వాటర్ ట్యాంక్‌లకు మంచినీరు సరఫరా చేసే పంపింగ్ మెయిన్ ఇంటర్ కనెక్షన్ పనులు చేస్తున్నందున గురువారం 3వ వార్డు నుంచి 18వ వార్డు, 20వ వార్డులలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

వేసవి ఎండల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



రోగి వివరాలు తెలుసుకుంటున్న డీఎంఅండ్‌హెచ్‌వో శర్మిష్ట

కూచిపూడి(మొవ్వ): మార్చి నెలలోనే ఎండలు విపరీతంగా పెరిగి వడగాలులు వీస్తున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.శర్మిష్ట పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో రవి ప్రకాశ్ సిలికానాంధ్ర సంజీవని వైద్యశాలను డీఈఎంఓ సీహెచ్ వాణిశ్రీతో కలిసి మంగళవారం పరిశీలించారు. వైద్యశాల పరిపాలనా అధికారి జొన్నలగడ్డ హనుమకుమార్‌తో వైద్యాలయానికి సంబంధించిన వివరాలను చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది అధికంగా ఎండలు వేసే అవకాశాలు బాగా ఉన్నాయని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటి వద్దనే ఉండి వడగాలులకు దూరంగా ఉండాలన్నారు. పలుచటి దుస్తులు ధరించాలన్నారు. వైద్యశాఖ పంపిణీ చేసే ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించుకుని వడ దెబ్బలకు దూరంగా ఉండాలని తెలిపారు. పల్లెటూరులో పలు సౌకర్యాలు గల ఈ వైద్యాలయం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనరల్, ఆరోగ్యశ్రీ వార్డులను సందర్శించి రోగులను విచారించారు.

తేనె పరిశ్రమలపై దృష్టి సారించాలి



తోట్లవల్లూరులో అవగాహన కలిగిస్తున్న డాక్టర్ గ్రీప్, తదితరులు

తోట్లవల్లూరు: తేనె పరిశ్రమల ఏర్పాటుపై రైతులు దృష్టి సారించాలని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) స్టేట్ డైరెక్టర్ ఎస్.గ్రీప్ తెలియజేశారు. తేనె పరిశ్రమ నిర్వహణపై మండల కేంద్రమైన తోట్లవల్లూరులో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యాన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది సుమారు 700 తేనె పెట్టెలను తమ సంస్థ ద్వారా అందజేసినట్లు గ్రీప్ ఈ సందర్భంగా తెలిపారు. తేనె పరిశ్రమల నిర్వహణ పట్ల రైతులు ఆసక్తి కనబరచినట్లయితే కేవీఐసీ ద్వారా శిక్షణ ఇచ్చి తేనె పెట్టెలు, వాటికి సంబంధించిన పరికరాలు ఉచితంగా అందిస్తామని, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆసక్తి కలిగిన రైతులు విజయవాడలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరినాథ్, జిల్లా ఉద్యానశాఖాధికారిణి జ్యోతి, కేవీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్లు కోటి రెడ్డి, ఆర్ఎస్ఎల్ మూర్తి, మండల ఉద్యానశాఖాధికారి జోసఫ్ చందు, రైతులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. అందని రేషన్ బియ్యం

యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు గ్రామంలో సుమారు 150 మంది కార్డు దారులకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నెల రేషన్ బియ్యం, సరుకులు అందలేదు. చేసేదిలేక అధిక ధర పెట్టి బయట బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని స్థానికలు అంటున్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో ఈనెల 13న తహసీల్దార్ వై.రంగారావు తనసిబ్బందితో కలిసి గ్రామంలోని సంబంధిత రేషన్ షాపు, రేషన్ ఇచ్చే ఎండీయూ వాహనంలో ఉన్న సరుకును తనిఖీ చేశారు. సరుకులో అవకతవకలు ఉండటంతో తహసీల్దార్ వై.రంగారావు కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.



యలమర్రులో రేషన్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ వై. రంగారావు (ఫైల్)

సీజ్ చేసే సమయానికి గ్రామంలోని సుమారు 150 మంది నిరుపేద రేషన్ కార్డు దారులకు రేషన్ సరుకులు ఇవ్వాల్సి ఉంది. ప్రత్యామ్నాయం చూడాల్సిన రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు తమికేమీ పట్టనట్లు వదిలేశారు. దీంతో రేషన్ సరకులు ఇచ్చే తేదీ ముగిసిపోయింది. ఈ నెల రేషన్ సరుకులు అందకపోవటంతో కార్డుదారులు లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా జేసీ స్పందించి రేషన్ సరుకులు ఇప్పించాలని కార్డుదారులు కోరుతున్నారు.

పై అధికారుల ఆదేశాలు రాగానే..

ఈ విషయమై తహసీల్దార్ వై.రంగారావు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తామని చెప్పారు. సివిల్ సప్లయిస్ డెప్యూటీ తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

పామర్రు: మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలలో జాతీయగ్రామీణ ఉపాధి హామీ పనులుజరుగుతున్నాయని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సురేష్ తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 గ్రామాలలో పంట బోదెల తవ్వకం పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పనుల్లో 1,500 మంది కూలీలు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎండలు ముదురుతున్న దృష్ట్యా త్వరలో పలు గ్రామాలలో చెరువులను ఎడగట్టి వాటిలో గట్ల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రస్తుతం పంట బోదెలు, పంట కాలువల తవ్వకం పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డు అసిస్టెంట్లు, మేటు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

గుడ్లవల్లేరు: గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడిని తగ్గించేందుకు తమ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీని రాష్ట్ర కార్యదర్శుల సంఘ తరఫున కోరినట్లు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రచార కార్యదర్శి బి.కోటయ్య మంగళవారం తెలిపారు. ఈ మేరకు వినతి పత్రం కార్యదర్శుల తరఫున అందించామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల కార్యదర్శుల మద్దతుతోనే ఈ వినతిని అందించామని చెప్పారు. తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు, కార్యదర్శులు కె.రామ్మోహన్‌రావు, కె.నరసింహారావు, మాధవేంద్రరావు ఒ.వెంకటరత్నం ఉన్నారు.



కలెక్టర్ బాలాజీకి సమస్యలు విన్నవిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సంఘ నేతలు

యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

చల్లపల్లి: పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలో వ్యాపారం చేస్తున్న మత్తి లీలాసతీష్ అనే వ్యక్తి తన దుకాణంలోనే పని చేస్తున్న ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారం చేశాడని ఆ యువతి చేసిన ఫిర్యాదు మేరకు చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. చల్లపల్లి సీఐ కే ఈశ్వరరావు నిందితున్ని అరెస్టు చేసి మొవ్వ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండు విధించినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.


వైభవంగా కొనసాగుతున్న పుట్టలాంబ అమ్మవారి జాతర



పూలతో అలంకరించిన రథంపై అమ్మవారి ఊరేగింపు

గుడివాడటౌన్(నందివాడ): అమ్మలగన్న అమ్మ పుట్టలాంబగా కొలవబడుతున్న జనార్ధనపురంలోని శ్రీ రేణుకా పుట్టలాంబ అమ్మవారి ఆలయ సంబరాలు ఈ నెల 9వ తేదీన ఘనంగా ప్రారంభమయ్యాయి. కొన్ని ఏళ్ల క్రితం కొండవీడు సంస్థానం పతనానంతరం నెల్లూరు, కొండవీడు ప్రాంతాలకు చెందిన సరిపల్లి, కొండపల్లి, పంటరెడ్ల వంశాలరెడ్డి సామాజిక వర్గం వారు జనార్ధనపురం, నందివాడ, లింగవరం, మహేశ్వరపురం ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారి వంశ దేవతగా అమ్మవారిని తీసుకువచ్చి జనార్ధనపురం గ్రామంలో చెరువు సమీపంలో ఉంచారు. అప్పటి నుంచి అమ్మవారి జాతరను ప్రతిఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. పరిసర ప్రాంతాల అన్ని సామాజిక వర్గాల వారు ఈ ఆలయంలో మొక్కుబడులు చెల్లించడం, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం పరంపరగా కొనసాగుతున్నాయి. ఇక్కడ అమ్మవారికి బలులర్పించడం కూడా జరిగేవి. ఐతే కొన్నాళ్లు ఈ జాతరలు నిలిచిపోయిన కారణంగా సామాజిక వర్గ పెద్ద అయిన కొండపల్లి బ్రహ్మానందరెడ్డిని ఈ జాతరలు తిరిగి కొనసాగించాలని అందుకు సహకరించాలని గ్రామస్తులు కోరగా అందుకు ఆయన రేణుకాంబ అమ్మవారు బ్రాహ్మణ కన్యగా గుర్తింపు ఉందని, అందుకు అక్కడ బలులు అర్పించడం నిలుపుదల చేస్తే తిరిగి జాతరలు కొనసాగించడానికి తన సహకారం ఉంటుందని ఆయన తెలపడంతో ఇక్కడ అమ్మవారికి బలులు ఇవ్వడం నిలుపుదలచేసి జాతరలు కొనసాగిస్తున్నారు.

నిరంతరాయంగా జాతర ..



గాజుల అలంకరణలో అమ్మవారు

సుమారు కొన్నేళ్లుగా ఈ జాతరలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈనెల 9న ఉదయం 5.30 గంటలకు అమ్మవారికి కృష్ణానదీ జలాల స్నానంతో ఈ ఉత్సవాలు ప్రారంభించిచారు.

నేటితో ముగింపు..

ఈనెల 19వ తేదీ వరకు వివిధ అంశాలలో అమ్మవారిని అలంకరించి జాతరలు కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బుధవారం భారీ అన్నసమారాధన ఉంటుందన్నారు.

వీరాంజనేయునికి విశేష పూజలు

పామర్రు: ఉండ్రపూడి– పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో పాల్గుణ మాసం మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి విశేషంగా ఆవుపాలతో, పంచామృతాలతో, నవరసాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం శత సహస్ర నామాలతో వడ మాలలతో, నాగవల్లీలతో, పలు రకాల పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పాల పొంగళ్లు వండి స్వామికి నివేదనలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. నూతన వాహనదారులు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్, ఆలయ సిబ్బంది శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.